395) సాళంగనాట

ప|| శరణు శరణు వేదశాస్త్రనిపుణ నీకు | అరుదైన రామకార్యధురంధరా ||

చ|| హనుమంతరాయ అంజనాతనయా | ఘనవాయుసుత దివ్యకామరూప ||
అనుపమలంకాదహన వార్ధిలంఘన | జనసురనుత కలశాపురనివాస ||

చ|| రవితనయసచివ రావణవనాపహార | పవనవేగబలాఢ్య భక్తసులభ |
భువనపూర్ణదేహ బుద్ధివిశారద | జవసత్వవేగ కలశాపురనివాస ||

చ|| సీతాశోకనాశన సంజీవనశైలాకర్షణ | ఆతతప్రతాపశౌర్య అసురాంతక |
కౌతుక శ్రీవేంకటేశుకరుణాసమేత | శాతకుంభవర్ణ కలశాపురనివాస ||